
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
బుధవారం 06 ఆగష్టు 2025

# కూటమి పాలనలో వ్యవసాయం కుదేలు

- రైతులను ఆదుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం విఫలం,
- కూటమి పాలనలో రైతు సంక్షోభం.. అన్నదాతకు వాతలు, సుఖీభవకు కోతలు.
- అన్నదాతల కష్టాలు కానరాలేదా
- యం. యల్.సి. వై.శివరామ రెడ్డి ధ్వజం



ఉరవకొండ, ఆగష్టు 5 (అనంత ప్రభ)

కూటమి పాలనలో వ్యవసాయం కుదేలు అయ్యిందని, టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతులకు అనేక హామీలు ఇచ్చింది, సూపర్ సిక్స్ రూపంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోగా రైతులను మరిన్ని కష్టాలకు గురిచేస్తోందని యం. యల్.సి. వై.శివరామ రెడ్డి ధ్వజమెత్తారు. రైతులను ఆదుకోవడములో ఈ ప్రభుత్వము ఘోరంగా విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. మంగళవారము యం. యల్.సి. వై.శివరామ రెడ్డి ఈ సందర్భంగా పత్రికా ప్రకటన విడుదల చేసారు. రైతులకు పెట్టుబడి సహాయం కింద సంవత్సరానికి రూ.20వేలు ఇస్తామని, జూన్,2024 నుంచే దీన్ని అమలు చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చి మాట తప్పింది. ఈ రెండు సంవత్సరాలకు గాను ప్రతి రైతుకు రూ.40వేలు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.5వేలు మాత్రమే ఇచ్చారు. రైతులను ఈ రకంగా మోసం చేశారు. అంతేకాక 7లక్షల మందికి ఈ పథకాన్ని కోసేశారు. దీనివల్ల వ్యవసాయ పెట్టుబడుల కోసం రైతులు అధిక వడ్డీలతో ప్రైవేటు అప్పుల మీద ఆధారపడే పరిస్థితిని సృష్టించారని వై.శివరామ రెడ్డి తెలియజేసారు. వీటితోపాటు ఏరైతుకూ గిట్టుబాటు ధర దొరకడంలేదు. రైతు తాను పండించిన పంటలను రోడ్డుమీద వేయాల్సిన పరిస్థితి. మా ప్రభుత్వంలో రైతుల్ని ఆదుకున్న ధరల స్థిరీకరణ నిధిని ఎత్తివేసి, రైతులను కష్టాల పాలు చేశారు. ఉచిత పంటల బీమాను రద్దుచేశారు. గత ఏడాది ఇన్సూరెన్సు చెల్లించకపోవడంతో రైతులకు బీమా డబ్బులు రాని పరిస్థితి ఏర్పడింది. అంతే కాదు రైతులకు సున్నావడ్డీ పథకాన్నికూడా ఎత్తివేశారు. రైతుకు విత్తనం నుంచి పంట అమ్మకం వరకూ అండగా ఉన్న ఆర్బీకేల వ్యవస్థను పూర్తిగా నీరుగార్చారు. గ్రామస్థాయిలో రైతులకు చేదోడుగా ఉన్న వ్యవస్థలను ధ్వంసం చేశారు. వీటన్నింటితోపాటు రైతులకు ఎరువులను

పంపిణీచేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందింది. ఎరువుల కొరతతో రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. ఎరువులకోసం మళ్లీ రైతులు క్యూలో నిలబడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. రైతులకు అందుబాటులో ఎరువులు ముఖ్యంగా యూరియా దొరక్కపోవడంతో ఎక్కడకు వెళ్లాలో రైతులకు అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితులను ప్రైవేటు వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి రైతులను దోపిడీ చేస్తున్నారు అయినా ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉందని ఆయన ధ్వజమెత్తారు. యూరియా కేటాయింపులకు, సరఫరాకు మధ్య చాలా వ్యత్యాసం ఉంది. పొటాష్ కలిసిన కాంప్లెక్స్ ఎరువుల ధరలు అమాంతం పెరిగిపోయాయి. బఫర్ స్టాక్ నిర్వహణ లోపం కారణంగా యూరియా ధరలను సైతం వ్యాపారస్తులు పెంచేస్తున్నారు. యూరియా బస్తాపై బ్లాక్ మార్కెట్లో రూ.60 నుంచి రూ.100 వరకు అదనంగా డిమాండ్ చేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. రైతాంగం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి, అధిక రేట్లు పెట్టి ప్రైవేటు వ్యాపారస్తుల వద్ద ఎరువులు కొంటున్నారు. ఉన్న అరకొర ఎరువుల కోసం రైతు సేవా కేంద్రాల వద్ద అన్నదాతలు పడిగాపులుకాస్తున్నారు. పరిస్థితులు కళ్లముందు కనిపిస్తున్నా, ప్రింట్, ఎలక్ట్రానిక్, సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా దీనిపై కథనాలు వస్తున్నా.. ప్రభుత్వం మాత్రం స్పందంచడంలేదని ఇది చాలా సిగ్గుచేటని యం. యల్.సి. వై.శివరామ రెడ్డి తనదైన శైలిలో ప్రశ్నించారు. కళ్లముందు కనిపిస్తున్న రైతుల సమస్యలను పరిష్కరించకుండా కక్షసాధింపు రాజకీయాలు, డైవర్షన్ రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని, రైతులు ఓవైపు కష్టాలు పడుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కనీసం సమీక్షలు చేసే పరిస్థితికూడా కనిపించడంలేదు. ఈ విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా తీసుకున్నట్టుగా ఎక్కడా కనిపించలేదు. రైతుల సమస్యల పట్ల ప్రభుత్వం చాలా ఉదాసీనతతో వ్యవహరిస్తోందని ఇది ఇలాగె కొనసాగితే రైతుల ప%జ%క్షాన ప్రభుత్వం పై పోరాటం చేస్తామని తెలిపారు

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించండి




పుట్టపర్తి, ఆగష్టు 5 (అనంత ప్రభ)

79వస్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆగష్టు 15న స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జరగనున్న వేడుకల సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు, పరేడ్ గ్రౌండ్‌లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై మంగళవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాట్లను సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకల్లో.. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను, వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. బారికేడింగ్, వైట్ వాష్ తదితర ఏర్పాట్లను చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమర యోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిథులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరైన వారికి తాగునీటిని సరఫరా, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని పుట్టపర్తి మునిసిపల్ కమీషనర్ ను ఆదేశించారు. ఆహ్వాన పత్రికలు, ప్రోటోకాల్ అంశాలపై జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించి జిల్లాలో సాధించిన ప్రగతిని చాటిచెప్పేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాళ్ళను ఏర్పాటు చేయాలని డిఆర్డీఏ, డ్వామా, హార్టికల్చర్, ఏపీఎంఐపీ, జల వనరుల శాఖ, వ్యవసాయము, ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, డియంహెచ్ఓ, ఆప్కో, చేనేత, తదితర శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పథకాల కు సంబంధించి సకటాలను ఏర్పాటు చేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశిస్తూ..ఇందుకు డ్వామా పిడి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ నోడల్ అధికారులను ఓవర్ అల్ ఇంఛార్జి గా నియమించారు. ఉదయం పెరేడ్ మైదానంలో, సాంస్కృతిక కార్యాక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండువగా సాగేలా సంసిద్ధం చేయాలని డీఈవోను ఆదేశించారు. నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీడిసిఎల్ అధికారిని ఆదేశించారు. పెరేడ్ మైదానంలో రంగు కాగితాలు, పూల అలంకరణతో శోభాయమానంగా తీర్చిదిద్దాలన్నారు.

## వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా




కూడేరు, ఆగష్టు 5 (అనంత ప్రభ)

కూడేరు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జి లు తగ్గిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అనంతరం సంవత్సరంలోనే 15,485 కోట్ల రూపాయలు సర్దుబాటు చార్జీలను అదనంగా మోపారు. ఇప్పుడు మరో 12,700 కోట్లు భారాన్ని వేయడానికి సిద్ధం చేసిందని సిపిఐ తాలూకా . కార్యదర్శి జె మల్లికార్జున.. ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి రాయుడు లు మండిపడ్డారు మంగళవారం వామపక్షాల ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ సబ్ష్టేషన్ ముందు సిపిఐ మండల కార్యదర్శి నాగేంద్ర ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ.స్మార్ట్ మీటర్లు బిగించడముతో షాపులు, చిన్న పరిశ్రమలు రెండు, మూడు రెట్లు, కొందరికి పదిరెట్లు చార్జీలు పెరిగాయన్నారు. మరో మరో 842 కోట్ల భారాన్ని మోపడానికి ఈ ఆర్ సీ అనుమతి కోరింది.అన్నారు

మీటర్లకు అయ్యే ఖర్చు పదివేల- 17 వేల వరకు 93 నెలల పాటు (ప్రతి నెల బిల్లులో కలిపి ) మనపై మోపడం మరింత దారుణమన్నారు. అధిక విద్యుత్ వినియోగించే సమయాలలో అధిక రేట్లు నిర్ణయించి వసూలు చేయడం అన్యాయం. ప్రీ పెయిడ్ మీటర్ల వల్ల అందరిపై అధిక భారం పడుతుందన్నారు. కరెంట్ బిల్లు ఆన్లైన్లో పంపడం వల్ల బిల్లులకు జవాబుదారీతనం ఉండదని మనవి చేస్తున్నాం. అందుకే ఆదరణ స్పాట్ మెటల్ విద్యుత్ వినియోగదారులకి నష్టం,కలగతోందన్నారు. సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లకు స్మార్ట్ మీటర్లు బిగించడానికి ఆపాలి, పాత మీటర్లను కొనసాగిస్తూ, పాత రీడింగ్ పద్ధతిని అమలు చేయాలి, గృహాలకు స్పాట్ మీటర్లు పెట్టవద్దని, షాపులకు సంస్థలకు పెట్టిన మీటర్లు తొలగించాలని, చార్జీలు పూర్తి రద్దు చేసి బిల్లులు తగ్గించాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇన్చార్జి ఏఈకి అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకాఉపాధ్యక్షులు మంచినీళ్ల వరప్రసాద్, మండల సహాయ కార్యదర్శి ముల్రాయుడు, రైతు సంఘం మండల కార్యదర్శి రమణ, సీనియర్ నాయకులు శ్రీరాములు, వెంకటేష్, రామ్ బీమప్ప, తాలూకా కమిటీ సభ్యులు నారాయణమ్మ, అశ్వత్తమ్మ, ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి సంజప్ప, తదితరులు పాల్గొన్నారు

## అంబరాన్నంటిన అభివృద్ధి ప్రధాత అమిలినేని జన్మదిన వేడుకలు



కళ్యాణదుర్గం, ఆగష్టు 5 (అనంత ప్రభ)

కళ్యాణదుర్గం నియోజకవర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు గారి పుట్టినరోజు వేడుకలను కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ఒక మారుమూల తాండా అయిన నుసికొట్టాల తాండాలో బంజారాల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది.. గ్రామంలోని బంజార మహిళలతో కలసి కేక్ కట్ చేయగా గ్రామస్థులు శుభాకాంక్షలు తెలిపారు.. గ్రామంలో ఫ్లోరైడ్ నుంచి విముక్తి కలిగించేందుకు మినరల్ వాటర్ (ఆర్వో) ప్లాంట్ ఏర్పాటు చేసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు ప్రారంభించారు..లిఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు మాట్లాడుతూ గ్రామంలో ఎన్నికల ముందు వచ్చినప్పుడు గ్రామానికి రహదారి వేయించాలని కోరారని, అలాగే తాగునీటి ఇబ్బంది అని చెప్పిన వెంటనే అప్పటికప్పుడే మోటారు, పైపులు వేయించాం.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు కిలోమీటర్లు తారు రోడ్డు వేయించాం. గ్రామంలో విద్యుత్ వైర్లు కిందకు ఉన్నాయని గ్రామస్థులు తెలుపగ దాదాపు 20 లక్షల రూపాయలతో గ్రామంలో విద్యుత్ స్థంబాలు మార్చి ఇబ్బంది లేకుండా చేశాం.. నేను ఒక్కడినే సంతోషంగా ఉంటే సరిపోదని ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని ప్రతి కుటుంబానికి నెలకు సరిపోయేలా నిత్యావసర సరుకులు, ఒక మిక్సీ అందించామని అన్నారు.. ఒక రాజకీయ పార్టీలో ఉండి అది ఎమ్మెల్యేగా మా ముఖ్యమంత్రి నిత్యం ప్రజలతో ఉండాలని చెప్పడం అదే స్ఫూర్తితో నేడు మారు మూల గ్రామమైన మీ తాండాలో నా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం నా అదృష్టంగా బావిస్తున్నా అన్నారు.. గ్రామంలో ఒక కుటుంబానికి ఇల్లు లేకపోవడం గమనించి వారి గుడిసె వద్దకు వెళ్లి పరిశీలించి గృహ నిర్మాణ శాఖ అధికారులతో మాట్లాడి ఇల్లు వెంటనే మంజూరు చేయించి నిర్మించాలని తెలిపారు.. కార్యక్రమంలో తాండా వాసులు, మండల పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## ప్రజలకు ఇబ్బంది లేనిచోటుకు బయో మైనింగ్ వ్యర్థాలను తరలించండి




అనంతపురం, ఆగష్టు 5 (అనంత ప్రభ)

నగర ప్రజలకు ఇబ్బంది లేనిచోటుకు బయో మైనింగ్ వ్యర్థాలను తరలించాలని నగర మేయర్ మహమ్మద్ వసీం అధికారులను ఆదేశించారు. డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న బయోమైనింగ్ లో వెలువడుతున్న వ్యర్థాలను నగరంలోని ఎస్ఎస్ ట్యాంక్ లోకి తరలిస్తుండతో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు.దీంతో మేయర్ మహమ్మద్ వసీం అధికారులు, సంభందిత కాంట్రాక్టర్, నాయకులు,స్థానికులతో కలసి ఎస్ఎస్ ట్యాంక్ ను మంగళవారం పరిశీలించగా అక్కడికి తరలిస్తున్న విషయం మాకు తెలియదని అధికారులు మేయర్ కు చెప్పడంతో ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ నగర ప్రజలకు ఇబ్బందిగా మారిన డంప్ యార్డ్ లో బయోమైనింగ్ చేపట్టడం స్వాగతిస్తామన్నారు.అయితే గతంలో నగరానికి మంచినీరు అందించిన ఎస్ఎస్ స్టోరేజ్ ట్యాంక్ లో బయోమైనింగ్ వ్యర్థాలను వేయడం వల్ల ఆ ప్రాంతం కలుషితమవడం,దుర్గంధం వ్యాపించి చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉంటుందన్నారు.అంతేకాకుండా ఎస్ఎస్ స్టోరేజ్ ట్యాంక్ ను వినియోగంలోకి తెచ్చి పాతురు ప్రాంతానికి మంచినీటి సరఫరా చేయాలని ఇప్పటికే నగరపాలక ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించడంతోపాటు ప్రతిపాదనలు సిద్ధం చేశారన్నారు. పీఏబీఆర్ నీటిని కెనాల్ ద్వారా ఎస్ ఎస్ ట్యాంకులో ఏర్పాటు చేయబోతున్న సంపు లోకి విడుదల చేసిన అనంతరం నీటిని శుద్ధి చేసి నగరంలోని పలు ప్రాంతాలకు తాగునీరు అందించాలని నిర్ణయించారన్నారు. బయోమైనింగ్ వ్యర్థాల వల్ల భూగర్భజలాలు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున గతంలో ఏ విధంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా బయోమైనింగ్ వ్యర్థాలను తరలించారో అదే రీతిలో చేయాలని కాంట్రాక్టర్ కు సూచించామన్నారు.అయితే అధికారులు కూడా ఇక్కడికి బయోమైనింగ్ వ్యర్థాలనుతరలిస్తున్న విషయం మాకు తెలియదనడం ఆశ్చర్యంగా ఉందని,అధికారులు ఫీల్డ్ లో పర్యటిస్తే ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కావని సూచించారు.మేయర్ వెంట ఎస్ఈ రాజశేఖర్, డిఈ సత్య నారాయణ వైసీపీ నాయకులు గంగాధర్,లక్ష్మన్న,దాదా, ఖాలందర్,కాకర్ల శీనా,మషూద్ లతోపాటు స్థానికులు రఫీ,సిరాజుద్దీన్ ,రాజశేఖర్ ప్రకాష్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, ఆనంద్ ,చందూ ,బాషా మార్కెట్, బాలాచారి,ముత్యాలు రెడ్డి, మసూద్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీవెన్ టెక్నాలజీస్ బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని సందర్శించిన హరీష్ బాబు



బత్తలపల్లి, ఆగష్టు 5 (అనంత ప్రభ)

సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం దంపెట్ల గ్రామ శివారులో ఏర్పాటు చేయబడిన శ్రీవెన్ టెక్నాలజీస్ బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ కేంద్రానికి సంబంధించి ఇటీవల ప్రజల్లో తీవ్రమైన ఆందోళనలు, అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మంగళవారం స్వయంగా ఈ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో హరీష్ బాబు, స్థానిక ప్రజలతో, శ్రీవెన్ యాజమాన్య ప్రతినిధులతో సమావేశమై పర్యావరణ పరిస్థితులు, వ్యర్థాల నిర్వహణ విధానాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ %-% ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే చర్యలను ఏమాత్రం ఉపేక్షించం. పర్యావరణ భద్రతలు, ప్రజల ఆరోగ్యం ప్రభుత్వం గౌరవంగా చూసే అంశాలు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తూ, శాస్త్రీయ రీతికి విరుద్ధంగా వ్యర్థాలను నిర్వహించడం అసహనీయమైన పరిణామం. అని పేర్కొన్నారు. ఇప్పటికే కేంద్రం వద్ద జరిగే వ్యర్థాల నిల్వ వ్యవస్థపై చుట్టుపక్కల గ్రామాల ప్రజల్లో తీవ్రమైన ఆందోళన నెలకొనిందని, ప్రజలకు భద్రత విషయంలో ఎలాంటి అశ్రద్ధ తట్టుకోలేమన్నారు. కేంద్రాన్ని అత్యంత శాస్త్రీయంగా, సురక్షితంగా నిర్వహించాల్సిన పూర్తి బాధ్యత యాజమాన్యంపై ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే, ఈ వ్యవహారాన్ని తక్షణమే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికార శాఖల ద్వారా పూర్తి సాయిలో విచారణ జరిపించేలా చర్యలు చేపడతామని హరీష్ బాబు గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హరీష్ బాబు, మంత్రి కార్యాలయ సిబ్బంది, బిజెపి బత్తలపల్లి మండల అధ్యక్షుడు భాస్కర్, టిడిపి బత్తలపల్లి మండల కన్వీనర్ నారాయణరెడ్డి, ఆకులేటి వీరనారప్ప, పోతుకుంట రాజు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## తమ్మెట్ల వడ్ల సంజప్ప మృతికి నివాళులర్పించిన వైసిపి నాయకులు



యాడికి, ఆగష్టు 5 (అనంత ప్రభ)

యాడికి మండలం పచ్చారుమేకలపల్లి గ్రామానికి చెందిన వైస్సార్సీపీ మండల సహాయ కార్యదర్శి తమ్మెట్ల ఆదినారాయణ తండ్రి తమ్మెట్ల వడ్ల సంజప్ప మృతి చెందగా, సమాచారం తెలుసుకున్న వైస్సార్సీపీ మండల కన్వీనర్ ఎం సంజీవ రాయుడు, వైస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వెన్నపూస వెంకటరామిరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు పరిమి చిన్న వెంకట నాయుడు నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## రూపుదిద్దుకున్న రహదారి.



ఉరవకొండ, ఆగష్టు 5 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల... మేరకు హెచ్ ఎన్ ఎస్ ఎస్.కాలువ నిర్మాణ బృందం వారు.... బోధపాటి గోవిందప్ప, కొర్రపాటి మల్లికార్జున, కళ్యాల గురు ప్రసాద్, ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం(కొండ) మీదకు రహదారి నిర్మాణం కొరకు ప్రారంభించిన పనులను ఆరవ మంగళవారం పర్యవేక్షించారు, కొండలపై ఈ రోడ్డు రూపురేఖలు మారిపోయాయి.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వార్డు మెంబర్లు, టిడిపి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు జన్మదిన వేడుకలు...



కళ్యాణదుర్గం, ఆగష్టు 5 (అనంత ప్రభ)

మన ప్రియతమ నాయకులు కళ్యాణదుర్గం నియోజకవర్గం శాసనసభ్యులు ఆమెలి నేని సురేంద్రబాబు అన్నగారి జన్మదినం వేడుకల సందర్భం గా తెలుగు యువత ఆధ్వర్యంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఎం కొండాపురం అనిల్ చౌదరి ఆధ్వర్యంలో మరియు వారి మిత్రబృందం తో కలసి ఎమ్మెల్యే జన్మదిన కార్యక్రమంలో సాయిబాబా దేవాలయంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు సమక్షంలో పూజలు నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టి ఎమ్మెల్యే గారికి నిండు నూరేళ్లు ఆయుషు ఆరోగ్యాలు ప్రసాదించాలని రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కొండాపురం అనిల్ చౌదరి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఈ కార్యక్రమ ములో స్థానిక ఆర్డిటి ఆసుపత్రి దగ్గర ఎస్సార్ గ్రాండ్ నిర్వాహకులు అనిల్ చౌదరి మిత్రబృందం సమక్షంలో అమ్మిలినేని యశ్వంత్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అనిల్ చౌదరి మిత్రబృందం మరియు యువత పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

యాడికి, ఆగష్టు 5 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలో నాటు సారాను విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకట్ రమణ తెలిపారు. యాడికి మండల కేంద్రానికి చెందిన లోకేశ్వర కొన్ని రోజుల నుండి రాఘవేంద్ర కాలనీలో నాటు సారా అమ్ముతున్నాడని అందిన సమాచారం మేరకు ఎస్సై తన సిబ్బందితో వెళ్లి నాటుసారా అమ్ముతున్న లోకేశ్వరను పట్టుకొని 30 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై తెలిపారు




## తిరంపురం వారి వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న పలువురు నాయకులు





యాడికి, ఆగష్టు 5 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణమండపం నందు మండల కేంద్రానికి చెందిన తిరంపురం లక్ష్మయ్య కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ రిసెప్షన్ వేడుకల్లో ఎంపీపీ బొంబాయి ఉమాదేవి, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, వైసీపీ సీనియర్ నాయకుడు బాల రమేష్ బాబు మరియు విశ్రాంత ఉపాధ్యాయురాలు కుండా చౌడమ్మ, పి హెచ్ ఆర్ సి స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణస్వామి, పామిశెట్టి బాలయ్య, చింతా ఓబుల కొండయ్య దాసరి కృష్ణ, లింగం చంద్రశేఖర్, చారుగుండ్ల చెన్నప్ప, కాల్వ శ్రీనివాసులు తదితర ప్రముఖులు మరియు నాయకులు హాజరై నూతన వధూవరులైన హరినాథ్ సంతోషి లను ఆశీర్వదించారు

## పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తక్షణమే తగ్గించాలి



యాడికి, ఆగష్టు 5 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం వద్ద యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ. సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకట్ రాముడు యాదవ్ అద్వర్యములో సిపిఐ నాయకులతో కలసి మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జూటూరు మహమ్మద్ రఫీ, వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ15.485 కోట్లు ప్రజలపై భారం మోపి సామాన్యుల నడ్డి విరిచిందన్నారు. అంతేగాక గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించేందుకు మోడీ ప్రభుత్వ విధానాలను తీసుకొస్తున్నదని, గతంలో చంద్రబాబునాయుడు ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్ చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతిరేకించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలని, అవసరమైతే పగలగొట్టాలని సూచించారు. గత ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేస్తామని, అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. కాని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వము ఏడాది కాలంలో 4 సార్లు విద్యుత్ చార్జీల భారాలను వినియోగదారులపై మోపారు. గృహ వినియోగాలకు సంబంధించి విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యారు, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని సిపిఐ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, సిపిఎం మండల కార్యదర్శి బషీర్ అహ్మద్, సిపిఐ సీనియర్ నాయకులు ఓబిరెడ్డి, గరిడి శివన్న, నబి రసూల్, పట్టణ కార్యదర్శి కుల్లాయిరెడ్డి, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఎం మోహన్, సిపిఐ నాయకులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## పిఎబిఆర్ కు నీటిని విడుదల చేస్తున్న డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్



కూడేరు, ఆగష్టు 5 (అనంత ప్రభ)

జీడిపల్లి రిజర్వాయర్ నుండి పెన్నాహొబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు డ్యామ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ నీటిని విడుదల చేయడంతో డ్యామ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు లక్ష్మీదేవి, గంగమ్మ, ముత్యాలప్ప, రేణుక, ఎప్పటికప్పుడు దగ్గర ఉండి నీటి స్థాయి సామర్థ్యాన్ని పర్యవేక్షిస్తున్నారు. జీడిపల్లి రిజర్వాయర్ నందు ప్రస్తుత నీటిమట్ట 1.68 టిఎంసి ఉండగా దిగువునకు కొర్రకోడు పెన్నాహొబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు రోజుకు 1400 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండగా పీఏ బీఆర్ డ్యాం లో రిజర్వాయర్ లెవెల్ 443. మీటర్ల కౌంటర్ కి పీఏబీఆర్ డ్యాం పూర్తి మొత్తం నీటి పరిమాణం 11.10 టి యంసి లు, ప్రస్తుత నీటి స్థాయి 428.40 మీటర్స్ ఉండగా ప్రస్తుత నీటి సామర్థ్యం 2.283 టీఎంసీలుగా ఉంది. పీఏబీఆర్ డ్యాం నుండి కుడి కాలువకు 25 క్యూసెక్కులు నీటిని విడుదల చేయగా, పవర్ జనరేషన్ కు 15 క్యూసెక్కులు, త్రాగునీటి కోసం 55 క్యూసెక్కులు, వృధా నీరు 25 క్యూసెక్కులు ఉండగా మొత్తం 120 క్యూసెక్కులు ఉండగా వర్షపు నీరు 11. మిల్లీమీటర్ల గా ఉందిని పి ఎ బి ఆర్ డ్యాం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ తెలియజేశారు.

## విద్యార్థులపై ప్రధానోపాధ్యాయుడు దాడి
## -భయంతో పాఠశాలకు డుమ్మా రప్పా రప్పాబాదాడని విద్యార్థులుఏకరవు



ఉరవకొండ, ఆగష్టు 5 (అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులపై పాఠశాల ఉపాధ్యాయుడు ప్రధానోపాధ్యాయుడు దాడికి పాల్పడ్డారు. విద్యార్థులను చేతి మణికట్టు దగ్గర కర్రతో రప్పా రఫ్ఫా మంటూ భాదారని విద్యార్థు ఆరోపించారు. పాఠశాలకు వెళ్లాలంటే భయంగా ఉందంటూ వారు ఆరోపించారు.

విద్యార్థులపై భౌతిక దాడికి పాల్పడడం చట్ట వ్యతిరేకం. ఫ్రీ టీచింగ్ ఉండాలే కానీ కర్ర బోధను ఉండకూడదు అని ఉపాధ్యాయుల నియమాలు చెబుతాయి. అయితే వాటిని తుంగలో తొక్కి పిల్లలను మనసు చాకట్టుకునే విధంగా బోధన బోధించకుండా బైకంపిత బోధన చేస్తున్నారని బాధితుల వివరాలు వల్ల అర్థమవుతుంది. ఏది ఏమైనా పిల్లలను ఆకట్టుకునే విధంగా తరగతి విద్యా బోధన ఆహ్లాదకరమైన తరగతి తదితరాంశాలను ప్రభుత్వ ఉపాధ్యాయులు గుడ్ బాయ్ చెప్పి పిల్లల పై ఇలాంటి దాష్టికాలకు పాల్పడితే తద్వారా వారు విద్యకు దూరవవుతారనే భావన సర్వత్ర వెల్లువెత్తుతుంది ఇప్పటికైనా ఉపాధ్యాయులు కర్ర బోధన మాని ఇష్ట బోధన ద్వారా ఆకట్టుకునే విధంగా చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు ఏటి కంప్యూటర్ యుగంలో కూడా కర్ర బోధన ఏమిటని ఉపాధ్యాయులను తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

## జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్లు మంజూరు చేయాలి




ఉరవకొండ, ఆగష్టు 5 (అనంత ప్రభ)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా అర్హులైన జర్నలిస్టులకు నేటికి కొత్త అక్రిడేషన్లు ఇవ్వలేదని, మూడు నెలలకు ఒక్క సారి పొడిగిస్తూ వస్తూనే ఉందని, ఈ సారి పొడిగించకుండా కొత్త అక్రిడేషన్లు ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో మంగళవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు . ఇప్పటికే అనేకసార్లు పొడిగిస్తూ వచ్చిన అక్రిడిటేషన్లు ఇక పొడిగించవద్దని, తక్షణమే కొత్త కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రిడిటేషన్ల పొడిగింపును అంగీకరించేది లేదని, కొత్త కార్డులు మంజూరు చేయవలసిందిగా యూనియన్ డిమాండ్ చేస్తుంది అన్నారు.గతంలో జర్నలిస్టులకు ఉన్న బీమా సౌకర్యాన్ని వెంటనే పునరుద్ధరించాలి .అర్హులైన జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆనందరావు, జిల్లా కార్యదర్శి రమేష్, స్థానిక జర్నలిస్టులు సాధిక్ ,జగదీష్ సుధాకర్ ,వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ దినోత్సవ గోడపత్రిక ఆవిష్కరించిన డాక్టర్ పావని



ఉరవకొండ, ఆగష్టు 5 (అనంత ప్రభ)

ఉరవకొండ మండలం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ పావని ఆధ్వర్యంలో ఈ నెల12 న జరగబోయే నులి పురుగుల ని వారణ దినోత్సవ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని మాట్లాడుతూ ఈ నెల12వ తేదీన అన్ని అంగన్వాడీ కేంద్రాలు స్కూళ్లు కాలేజ్ లలో విద్యార్థులకు నులిపురుల నివారణకు అల్బెన్డజోల్ మాత్రలు వేస్తారని ప్రతి ఒక్కరు తప్పక వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగరంగయ్య, సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఆశాలు ఏఎన్ఎం లు సిహెచ్ఒ లు పాల్గొన్నారు.

## పి.సిద్ధలాపురం గ్రామపంచాయతీలో మీ సమస్య మా బాధ్యత కార్యక్రమం



ఆత్మకూరు , ఆగష్టు 5 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం పి సిద్దలాపురం గ్రామపంచాయతీ నందు మంగళవారం రోజు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు ప్రభుత్వ సచివాలయ అధికారులు హాజరై గ్రామంలోని ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని వినతి పత్రాలను స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిపూటి నారాయణస్వామి, గ్రామ సర్పంచ్ ఆర్.శ్రీదేవి, క్లస్టర్ ఇంచార్జ్ వెంకటనారాయణ, యూనిట్ ఇంచార్జ్ గుజ్జుల వెంకటేష్, మరియు తెలుగుదేశం నాయకులు శ్రీనివాస్ చౌదరి, బాబు నాయుడు, ఎర్రి స్వామి, యూనిట్ ఇంచార్జ్ ఉపేంద్ర, బూతు కన్వీనర్ ధనుంజయ, ఆత్మకూర్ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కందులు ఓబుళపతి, రామ్ దాసు, బోయ అక్కులన్న, తదితర తెలుగుదేశం నాయకులు పాల్గొనడం జరిగింది.

## వర్షం కోసం గాడిదకు పూజలు మరియు ఊరేగింపు.



శింగనమల, ఆగష్టు 5 (అనంత ప్రభ)

శింగనమల మండలం పెద్ద మట్ల గొంది గ్రామంలో గాడిదకు పూజలు చేసి భక్తి శ్రద్ధలతో వర్షం కోసం గ్రామ పురవీధులలో భజనతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రైతులు గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామంలో దాదాపుగా మూడు నెలల నుంచి వర్షాలు లేకపోవడంతో గతంలో విరాటపర్వం కార్యక్రమం నిర్వహించారు మరుసటి రోజు వర్షం పడడంతో గ్రామస్తులలో ఆనందం వెల్లువెత్తింది ఆ రోజు నుంచి ఈరోజు వరకు వర్షాలు పడకపోవడంతో ఒక గాడిదను తమ గ్రామానికి తెచ్చుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామం చుట్టూ ఊరేగింపు చేశారు వరుణదేవుడు కనికరిస్తారని నమ్మకం అన్నారు తమ పూర్వీకులు కూడా ఇదే పద్ధతిని పాటించేవారని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతులు ప్రజలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిదనవాడ శ్రీ ఏటిగడ్డ పెద్దమ్మతల్లి ఐదో వార్షికోత్సవ వేడుకలు



శింగనమల, ఆగష్టు 5 (అనంత ప్రభ)

నిదనవాడ గ్రామంలో పెన్నా నది ఏటిగడ్డన వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారు ఐదవ వార్షికోత్సవం ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి కావేటి రాజు తెలిపారు. వివరాల్లోకెల్లగా పెద్దమ్మ తల్లి ఏటిగడ్డన వెలసిన సందర్భంగా ఐదో వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ 5వ తేదీన ఉదయం అమ్మవారికి విశేష పూజాలంకరణ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు అదేవిధంగా రాత్రి 8 గంటల నుండి తెలుగు రాష్ట్రాల తాళం భజన పోటీలు నిర్వహించి పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 25000 రెండవ బహుమతి 20000 మూడో బహుమతి 15వేల నుంచి మొత్తం 11 బహుమతులు పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రాజు గ్రామస్తులు ప్రజలు భక్తాదులు భజన కళాకారులు పలువురు పాల్గొన్నారు

AP 4PG 06 08 2025 WEDNESDAY qxp_Layout 1 06-08-2025 05:56 AM Page 3



## జిల్లా వృత్తి విద్యాధికారి వెంకటరమణ నాయక్ ఆకస్మిక తనిఖీ




శింగనమల, ఆగష్టు 5 (అనంత ప్రభ)
శింగనమల మండల కేంద్రం జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వృత్తి విద్యాధికారి వెంకటరమణ నాయక్ 5.8.25 మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం జిల్లా వృత్తి విద్యాధికారి వెంకటరమణ నాయక్ ఆకస్మిక తనిఖీ చేసి కళాశాలలోని పలు రికార్డులు రిజిస్టర్లను పరిశీలించారు అనంతరం తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు ప్రతి విద్యార్థికి టెక్స్ట్ బుక్కులు నోటు పుస్తకాలు అన్ని అందాయా లేదా అని విచారించారు అదేవిధంగా తరగతులు సక్రమంగా జరుగుతున్నాయా అధ్యాపకులు నిర్ణయిత సమయంలో సిలబస్ పూర్తి చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు అనంతరం కళాశాల అధ్యాపకులతో మాట్లాడుతూ విద్యార్థులకు కరికులం ప్రకారం నిర్ణయిత సమయానికి పాఠ్యాంశాలు పూర్తి చేయడంతో పాటు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ ఆ పేపర్లను దిద్ది వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు, కళాశాల ఉత్తీర్ణత శాతం పెంచడానికి చిత్తశుద్ధితో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు అలాగే మధ్యాహ్న భోజన నిర్వాహకులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యవంతంగా భోజనాన్ని అందజేయాలని నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడరాదని అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి కవిత అధ్యాపకులు పాల్గొన్నారు




## శింగనమల ఎస్ఎఫ్ఐ ప్లీనరీసమావేశాల్లో జిల్లా నూతన కమిటీ ఎన్నిక



శింగనమల, ఆగష్టు 5 (అనంత ప్రభ)
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 33వ ప్లీనరీ సమావేశాలు శింగనమల మండల కేంద్రంలో నిర్వహించారు. మొదటిరోజు విద్యారంగ సమస్యలపై చర్చించారు. ఉద్యమ కార్యచరణ సమీక్ష అనంతరం ఎస్ఎఫ్ఐ నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఓతూరు పరమేష్ మరోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా జిల్లా అధ్యక్షునిగా తరిమెల గిరిని నూతనంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు జిల్లా ఉపాధ్యక్షులుగా వై టి సి రమేష్, బంగి శివ, వంశి, సహాయ కార్యదర్శిగా రాచేపల్లి సూర్య ప్రకాష్, వెంకీ, భీమేష్, వంశి, శివ, నవీన్, అరుణ్ రషీద్, ను ప్రతినిధులు ఎన్నుకున్నారు. వీరితోపాటు 12 మందిని జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊతూరు పరమేష్, తరిమెల గిరి మాట్లాడుతూ! విద్యారంగ సమస్యల మీద భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఈ ప్లీనరీ సమావేశాల వేదికగా ఉద్యమ కార్యాచరణను ఆమోదం తెలుపుతుందని ఇందులో భాగంగా మొదట కూటమి ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి విద్యా సమస్యలు బయట ప్రపంచానికి తెలియకుండా నొక్కిపెట్టే జీవోను తక్షణమే రద్దు చేసేంతవరకు ఉద్యమిస్తామన్నారు. అలాగే విద్యా రంగంలో నెలకొన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పూర్తిగా చెల్లించేంతవరకు తమ ఉద్యమాలు ఆపమన్నారు. విద్యార్థి ఉద్యమ విస్త-రణలో నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మరియు జిల్లా కమిటీ సభ్యులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు సాయి, వీరు, విజయ్, నవీన్, ప్రవీణ్, వినీల్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఏపీయూ డబ్ల్యూజే ఆధ్వర్యంలో



కళ్యాణదుర్గం, ఆగష్టు 5 (అనంత ప్రభ)
ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వ రాజకీయ తరంగా నిష్పక్షిపతంగా పనిచేస్తున్న కనీస వేతనాలు లేకుండా పనిచేస్తూ నిరుద్యోగ మీడియాను గుర్తించి తమ కనీస సౌకర్యాలు అయినటువంటి సదుపాయాలు కల్పించి జర్నలిస్టులకు న్యాయం చేయాలని కొన్ని సంవత్సరాలుగా పాలన ప్రభుత్వాలు కు విన్నవించినప్పటికీ ప్రయోజనం నెరవేరయంగా ఉ ందని జర్నలిస్టు ఉద్యమ సంఘాలు ప్రభుత్వ లకు ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ చలనం లేకుండా పోయిందని ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే సంగం పిలుపుమేరకు కళ్యాణదుర్గం ఏపీయూడబ్ల్యూజే సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేఎల్ ప్రసాద్ కరణం తిప్పేస్వామి పేర్కొన్నారు ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కార మార్గంలో భాగంగా మంగళవారం కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబుకు సమస్యలతో కూడిన డిమాండు వినతి పత్రాన్ని అందించారు ఈ కార్యక్రమంలో సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు కేఎల్ ప్రసాద్ కరణం తిప్పే స్వామి తో పాటు జిల్లా ఈసీ మెంబర్ పూజారి మల్లికార్జున కళ్యాణదుర్గం ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు టీవీ5 రవి 10టీవీ నరసింహులు జయరాములు రామకోటి ధనుంజయ తదితరులు పాల్గొన్నారు

## బదిలీపై వెళ్తున్న సచివాలయ ఉద్యోగులకు ఘన సన్మానం



కూడేరు, ఆగష్టు 4 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని చోళసముద్రం గ్రామ సచివాలయం నందు సుదీర్ఘంగా ఐదు సంవత్సరాలు పాటు ప్రజలకు సేవలు అందించి బదిలీపై వెళుతున్న గ్రామ సచివాలయ ఉద్యోగుల కు గ్రామ సర్పంచ్ వడ్డే రమాదేవి భర్త రాజప్ప ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పూలహారాలతో శాలవాలను కప్పి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వడ్డే రమాదేవి ప్రసంగిస్తూ 5 సంవత్సరాల పాటు ఒకే చోట ప్రభుత్వ విధులు నిర్వహిస్తూ సుదీర్ఘంగా గ్రామ ప్రజలలో సోదర, సోదరీ భావంగా కలిసిమెలిసి ఉంటూ ప్రజలకు ప్రభుత్వ సేవలను అందించి బదిలీపై వెళ్లడం కొంచెం బాధగా అనిపించినా... బదిలీపై వెళ్లడం సర్వసాధారణమైనని సర్పంచ్ వడ్డే రమాదేవి అన్నారు. ఎక్కడికి వెళ్లినా, ఎక్కడ ఉన్న విధి నిర్వహణ పట్ల బాధ్యతగా పనిచేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని, మంచి పేరు ప్రతిష్టలు సంపాదించి మరింత ఉన్నతమైన పదవులను అధిరోహించాలని సర్పంచ్ ఆకాంక్షించారు.

## కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు...



కళ్యాణదుర్గం, ఆగష్టు 5 (అనంత ప్రభ)
మన ప్రియతమ నాయకులు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు జన్మదిన సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఏపీ యు డబ్ల్యూ జే జిల్లా నాయకులు లింగ ప్రసాద్ స్థానిక వినియోగదారుల సంఘం రాష్ట్ర నాయకులు చల్ల కిషోర్ చౌదరి ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు మన కళ్యాణదుర్గానికి అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ ఉన్న మన ప్రియతమా నాయకుడికి ఎల్లవేళలా దేవుడి ఆశీర్వాదాలు ఉండాలని ఈ సందర్భంగా వారు పేర్కొంటూ కళ్యాణదుర్గం అభివృద్ధి కోసం మరింత పాటు బడే విధంగా దేవుని ఆశీస్సులు ఆయనకు ఇవ్వాలని ఈ సందర్భంగా వివిధ పాత్రికేయుల సంఘాల నాయకులు కరణం తిప్పేస్వామి మల్లికార్జున జయ రాములు తదితరులు పేర్కొన్నారు







## తలకాయ కూర వండడం రావడం లేదా? ఇలా అయితే సింపుల్




తలకాయ కూర మటన్ విభాగం కిందకే వస్తుంది. మేక, గొర్రెల తలలతోనే ఈ కూరను వండుతారు. అందుకే మటన్ తినడం వల్ల కలిగే లాభాలన్నీ ఈ కూర తిడనం వల్ల కలుగుతాయి. మటన్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి మహిళలు అధికంగా తింటే మంచిది. వీరికి రక్తహీనత సమస్య అధికంగా ఉంటుంది. ఈ మటన్లో బి విటమిన్లు అధికంగా లభిస్తాయి.గర్భిణులు మటన్ తినడం వల్ల పుట్టబోయే బిడ్డకు చాలా లాభాలు కలుగుతాయి. మటన్లో ఉండే పొటాషియం రక్తపోటు, గుండెజబ్బులు, కిడ్నీ సంబంధ వ్యాధులు రాకుండా కాపాడతాయి. ఇందులో ఉండే కాల్షియం దంతాలు, ఎముకల గట్టిదనానికి సహకరిస్తాయి. తలకాయ కూర సులువుగా ఎలా వండాలో చూడండి.

%కావాల్సిన పదార్థాలు
తలకాయ మాంసం – అరకిలో
ఉల్లిపాయ – ఒకటి
అల్లం వెల్లుల్లి పేస్టు – రెండు స్పూన్లు
కారం – ఒక స్పూను
పసుపు – ఒక స్పూను
గరం మసాలా – ఒక స్పూను
కొత్తమీరు తరుగు – నాలుగు స్పూనులు
ధనియాల పొడి – ఒక స్పూను
ఉప్పు – రుచికి సరిపడా
కొబ్బరి తురుము – ఒక స్పూను
మిరియాల పొడి – అరస్పూను
(కొబ్బరి తురుము మీకు నచ్చితే వేసుకోవచ్చు. వేయకపోయినా రుచి బాగానే ఉంటుంది)

తయారీలో ఇలా
1. తలకాయ కూరను బాగా కడిగి పెట్టుకోవాలి.
2. ఉల్లిపాయలు నిలువుగా సన్నగా తురమాలి. స్టవ్ పై కుక్కర్ పెట్టి అందులో నూనె వేయాలి.
3. నూనె వేడెక్కాక ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి.
4. అల్లం వెల్లుల్లి పేస్టు కూడా వేయించాలి. పసుపు, కారం కూడా కలపాలి.
5. అందులో తలకాయ కూర వేసి మూత పెట్టి రెండు విజిల్స్ వచ్చేదాకా ఉడికించాలి.
6. స్టవ్ మీద మరో కళాయి పెట్టి కుక్కర్లోని కూరను ఇందులోకి మార్చాలి.
7. ఉప్పు కూడా వేసి కాసేపు ఉడికించాలి.
8. ముక్క 90 శాతం ఉడికిపోయాక మిరియాల పొడి, ధనియాల పొడి, గరం మసాలా, కొబ్బరి తురుము వేసి ఉడికించాలి. అప్పటికే కూర బాగా ఉడికి మంచి వాసన వస్తుంది.
9. స్టవ్ కట్టేశాక పైన కొత్తిమీర చల్లి సర్వ్ చేయాలి. నాన్ వెజ్ ప్రియులెందరికీ తలకాయ కూరంటే ప్రాణం. ప్రత్యేకంగా వండుకుని తింటారు. ఇలా వండుకుని తింటే చాలా టేస్టీగా ఉంటుంది.

## బేకింగ్ సోడాతో ఇలా చేస్తే ఫర్నీచర్‌పై మరకలు పోతాయి



ప్రతి ఇంట్లోనూ ఫర్నీచర్ ఉంటాయి. సోఫా, మ్యాట్రెసెస్, చైర్స్ ఇలా చాలా రకాలు ఉంటాయి. వీటిని క్లీన్ చేసేందుకు చాలా టిప్స్ పాటించాలి. దీని వల్ల సోఫాలు చక్కగా క్లీన్ అవుతాయి. మరి అలా ఎఫెక్టివ్‌గా ఎలా దులపాలో ఇప్పుడు చూద్దాం.

ముందుగా మ్యాట్రెసెస్, సోఫా ఇంట్లోని సోఫాని ముందుగా దుమ్ముపోయేలా పొడి గుడ్డతో దులపండి. ఇంట్లో వాక్యూమ్ క్లీనర్ ఉంటే దానిని కూడా వాడొచ్చు.

దుమ్ము దులిపేటప్పుడు కేవలం ఫర్నీచర్ ముందుగానే కాకుండా, మూలలు, వెనకాల మొత్తంగా పూర్తిగా దులపండి.కొన్నింటికి పాకెట్స్ ఉంటాయి. వాటిని కూడా చక్కగా క్లీన్ చేయండి.

ఇప్పుడు గోరువెచ్చని నీటిలో కొద్దిగా వెనిగర్ వేసి అందులో క్లాత్‌ని ముంచి దానిని స్క్వీజ్ చేసి చక్కగా ఫర్నీచర్‌ని క్లీన్ చేయండి. దీని వల్ల ఫర్నీచర్ చక్కగా క్లీన్ అవుతాయి.
ఇత్తడి వస్తువులు కూడా..

ఇంట్లో ఇత్తడి వస్తువులు కూడా ఉంటాయి. ఇవి కూడా త్వరగా మసకబారిపోతాయి. వీటిని కూడా చక్కగా క్లీన్ చేసుకోవచ్చు. ఇందుకోసం అరకప్పు డిష్ వాష్, ఓ టీస్పూన్ ఉప్పు, కొద్దిగా పిండిని కలిపి వీటిపై చల్లి తేలిగ్గా క్లీన్ చేయొచ్చు. దీంతో వస్తువులు చక్కగా తెల్లగా మెరుస్తాయి.

ఉడ్ ఫర్నీచర్..

ఇక ఉడ్ ఫర్నీచర్‌ని తుడిచేందుకు పొడి వస్త్రాన్ని వాడండి. వీటిని మరింతగా మెరిసేలా చేయాలంటే వ్యాక్స్, పాలిష్ కూడా చేయొచ్చు.
వీటిమూలల్లో కర్పూరం, నాఫ్తలీన్ బాల్స్ వేయడం వల్ల అవి తేమని గ్రహించి పురుగు పట్టకుండా చూ-స్తాయి. కాబట్టి, రెగ్యులర్‌గా వీటిని చక్కగా ఇలా క్లీన్ చేసుకోవచ్చు.
అదే విధంగా, దుమ్ముని క్లీన్ చేయాలంటే డిష్ వాష్ తీసుకుని నీటిలో కలిపి అందులో సాఫ్ట్ క్లాత్‌ని ముంచి బయటికి తీసి పిండి తడి గుడ్డతో ఫర్నీచర్‌ని రుద్దాలి.
తర్వాత పొడిగుడ్డతో తుడిచి వీటిని చక్కగా తుడవండి.
ఇలా క్లీన్ అయిన ఫర్నీచర్‌ని పూర్తిగా ఆరబెట్టండి.

పాతపాలిష్‌ని తొలగించడం..

కొన్ని వస్తువులు పాత పాలిష్‌తో చూడ్డానికి అంత బాగుండవు. వీటిని క్లీన్ చేయాలంటే.. ముందుగా కొద్దిగా టీ బ్యాగ్స్ తీసుకుని వేడినీటిలో వేసి డికాషన్ చేయాలి. ఇది గోరువెచ్చగా అయ్యే వరకూ ఉంచి గుడ్డపై దీనిని పోస్తూ కొద్దికొద్దిగా తుడవాలి. టీ నుంచి వచ్చే టానిక్ యాసిడ్ వుడ్‌ని క్లీన్ చేస్తుంది.
మరకలు దూరమవ్వాలంటే..

## పైనాపిల్ హల్వా, ఇలా చిటికెలో చేసేయచ్చు



పైనాపిల్ పేస్ట్రీలు, కేకులు అంటే ఎంతో మందికి ఇష్టం. వాటి ఫ్లేవర్ మనసును లాగేస్తుంది. ఇంట్లోనే చాలా తక్కువ సమయంలో సులువుగా పైనాపిల్ హల్వాను చేసుకోవడం ఇక్కడ చెప్పాం. ఇది రుచితో పాటూ ఎంతో ఆరోగ్యాన్ని అందిస్తుంది. పిల్లలకు చాలా నచ్చేలా ఉంటుంది దీని టేస్ట్. ఎలా చేయాలో చదవండి మరి.


కావాల్సిన పదార్థాలు
పైనాపిల్ ముక్కలు – రెండు కప్పులు
పంచదార – 200 గ్రాములు
కోవా – అర కప్పు
నెయ్యి – రెండు స్పూనులు
యాలకుల పొడి – ఒక టీస్పూను
జీడిపప్పులు – నాలుగు
కిస్‌మిస్‌లు – ఎనిమిది

తయారీ ఇలా
1. పైనాపిల్ పండ్లను చిన్న ముక్కలుగా కోసుకోవాలి.
2. ముక్కలు పొడిపొడిగా ఉండేలా చూసుకోవాలి. నీళ్లు ఉండకూడదు.
3. స్టవ్ పై కళాయి పెల్లి నెయ్యి వేయాలి. అందులో పైనాపిల్ ముక్కలను వేసి వేయించాలి.
4. ముక్కలు కాస్త వేగి మెత్తగా అవుతాయి. ఆ సమయంలో పంచదార, కోవా ముద్ద కూడా వేసి బాగా కలపాలి.
5. యాలకుల పొడి, జీడిపప్పులు తురుములు కూడా వేసి బాగా కలపాలి.
6. అంతా దగ్గరగా ముద్దలా అయ్యేదాకా కలియబెట్టాలి. స్టవ్ చిన్న మంట మీద ఉండేలా చూసుకోవాలి. లేకుంటే మాడిపోయే ప్రమాదం ఉంది. చివరగా కిస్‌మిస్‌లు చల్లి స్టవ్ కట్టేయాలి. అంతే టేస్టీ పైనాపిల్ హల్వా రెడీ అయినట్టే. మీరు వండుతున్నప్పుడే మంచి సువాసన వస్తుంది హల్వా.
7. ఒక ప్లేటులో పైనాపిల్ హల్వాను వేసి ముక్కలుగా కోసుకోవాలి.

తింటే ఎన్ని ప్రయోజనాలో...
పైనాపిల్ పండు కొయ్యడం కష్టమని చాలా మంది కొనడానికే ఇష్టపడరు. కానీ దాని వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఈ పండు ఒక్కసారి మూడు ముక్కల దాకా తినగలరు. ఆ తరువాత కొంచెం నాలుక పూసినట్టు అవుతుంది. అదే ఇలా హల్వా చేసుకుంటే ఎంతైనా తినేయగలరు. ఈ పండులో 85 శాతం నీరే. చక్కెర 13 శాతమే ఉంటుంది. వీటిలో %సూ, దీ, జ% విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. దీని తినడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు కూడా కరుగుతాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పండుకు కాస్త తేనె రాసుకుని తింటే శక్తి పెరుగుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి అనాస చాలా మేలు చేస్తుంది. ఈ పండు రసం గొంతు నొప్పిని తగ్గిస్తుంది. దీనిలో ఉండే పోషకాలు చర్మాన్ని మెరిపిస్తాయి. కంటి చూపును మెరుగుపరచడంలో కూడా ఇవి ముందుంటాయి.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచిది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు పుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్ట్స్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com